తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
17 అక్టోబర్ 2024 | పేజీలు : 08
Follow :

# రేళ్ళగడ్డ తండాలో చిరుత సంచారం

- చిరుత ఆనవాళ్లను గుర్తించిన ఫారెస్ట్ అధికారులు
- ఒంటరిగా పంట పొలాల్లోకి వెళ్ళకండి
- రాత్రిపూట పొలాల దగ్గర మంట వెయ్యండి

## లేగ దూడపై దాడి... లేగ మృతి



**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 16 (జనం సాక్షి):** యాలాల మండలం రేల గడ్డ తండాలో చిరుత పులి సంచరించి పొలం దగ్గర ఉన్న లే గ దూడను చంపి వేయడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చక్రి బాయ్ అనే మహిళ పొలం దగ్గర పశువులను కట్టివేసింది రాత్రి సమయంలో చిరుత పులి దాడి చేసి లే గ దూడను చంపి తిని వేసిన విషయాన్ని గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయమై ఫారెస్ట్ అధికారులు విచారణ జరిపి లే గ దూడను చంపి తిన్న జంతువు అడుగులను గుర్తించి అవి చిరుత పులి అడుగులుగా గుర్తించి ప్రజలు జాగ్రత్త ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. రాత్రి సమయాల్లో రైతుల పొలాలకు వెళితే చీకటి పడగానే పొలం గట్లపై కట్టెలతో మంట వేస్తే అడవి జంతువులు ఏవి దగ్గరకు రావని తెలియజేశారు అడవి జంతువులను ప్రజలు ఎవ్వరో చంపవద్దని ఒకవేళ అవి జంతువులను చంపి ప్రజలకు నష్టం కలిగిస్తే వాటికి ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లిస్తామని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు అడవిలో ఏవైనా జంతువులు కనిపిస్తే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు రేళ్లగడ్డ తాండలో గుర్తించిన చిరుతపులిని పట్టుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటా మని అంతవరకు ప్రజలు ఎవరు అడవిలోకి వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు మేకలను గొర్రెలను పశువులను అడవిలోకి వదలకూడదని విజ్ఞప్తి చేశారు కాగా ఈ విషయమై తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించారు సివిల్ పోలీసులు ఫారెస్ట్ అధికారులు సమన్వయంతో చిరుత పులిని బంధించడానికి చర్యలు చేపట్టాలని కోరారు జుంటుపల్లి రేలగడ్డ తాండ తోపాటు ఇతర అటవీ ప్రాంతం ఉన్న చోట చిరుత సంచరించే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

➤ మిగతా 2లో..



## 18వ వార్డులో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులు



**రాజేంద్రనగర్, అక్టోబర్16(జనంసాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధిలో మాలిక వసతుల కల్పనకై అధిక ప్రాధాన్యత నిస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ పేర్కొన్నారు. బుధవారం 18వ వార్డు లో పుప్పాలగూడ లో రూ.50 లక్షల సాధారణ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చైర్మన్ స్థానిక కౌన్సిలర్ పురుషోత్తం తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మణికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కిరణ్ కుమార్, బాబ్జాని, డిఇఇ శివ సాయి, ఏఈ సంజయ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి కొరత తీర్చండి

### పంపులను వెంటనే మరమ్మతులు చేయాలి

ఎంపీడీవో విజయలక్ష్మి

**మోమిన్ పేట అక్టోబర్ 16 (జనం సాక్షి)**



గ్రామాల్లో నీటి కొరత కల్చకుండా చేతి పంపులను బోర్లను వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు నీటి వసతి కల్పించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు బుధవారం మండలంలోని వాడుకలో లేని చేతి పంపులను మరమ్మతు చేసి వాడుకలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు బోరు పంపులు ఎక్కడెక్కడ పనికి రాకుండా ఉన్నాయో వాటిని కూడా మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తే ప్రజలకు వాడుకునే విధంగా పుష్కలంగా నీరు అందించిన వారవుతారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డి ఈఈ సువర్చల ఏ ఈ అభిషేక్ పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పారదర్శకంగా ధాన్య సేకరణ జరగాలి

- రైతులకు మౌలిక వసతులు కల్పించండి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

➤ మెయిన్‌లో..



## మున్సిపాలిటీలో డ్రోన్ సర్వే...

- మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- జిల్లా కలెక్టర్ ప్రదీప జైన్

## సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు

- ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు
- జిల్లా వైద్య అధికారి సదానందం



➤ మెయిన్‌లో..

## సిపిఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలి

- ఈ నెల 19,20న తాండూరులో జరిగే మహాసభ కరపత్రం ఆవిష్కరణ
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్, బుగ్గప్ప

# విద్యుత్ సమస్యలపై అధికారులకు వినతిపత్రం

**రాజేంద్రనగర్, అక్టోబర్16(జనం సాక్షి) :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మోహన్ రెడ్డి , సాయిబాబా నగర్, వడ్డెర బస్సు ఆదర్శ్ నగర్, బృందావన్ బాబుల్ రెడ్డి నగర్లలో బస్తీలలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫారాలు పోల్స్ కరెంటు తీగల సమస్యల పై బిఆర్ఎస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ ఎఈ సుధాకర్ కి వినతి పత్రం అందజేశారు. బుధవారం ఆయన అధికారులతో మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాల క్రితం వేసిన స్తంభాలు శిథిలా వ్యవస్థకు చేరడంతో ఎప్పుడు ఏమవుతుందో అని స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారని దశాబ్దాల క్రితం వెలిసిన తీగలను మార్చాలని, అదేవిధంగా రోడ్డు మధ్యలో స్తంభాలు ఉండి రవాణా కు ఇబ్బందికరంగా మారడంతో ఆ స్థంబాలు రోడ్డు మధ్యలో నుంచి మరో వైపుకు మార్చాలని కాలం చెల్లిన కరెంటు తీగలు వర్షాలకు గాలి దుమారానికి ఇండ్ల మధ్యలోనే ప్రమాదకరంగా మారడంతో ఆ ట్రాన్స్ఫారాలు తొలగించి, బస్తి చివర్లో కాలి స్థలంలో ఏర్పాటు చేయాలని కోరారు.దానికి స్పందించిన అధికారులు తొందర్లోనే స్తంభాలు, ట్రాన్స్ఫారాలు మార్చివేసి ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో .రాయుడు సింహాద్రి, రాజ్ కుమార్, రిషి, ప్రవీణ్, సన్నీ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## వ్యక్తి అదృశ్యం

**మర్పల్లి అక్టోబర్ 16 (జనంసాక్షి) :** మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల గ్రామంలో ఒక వ్యక్తి అదృష్టమైన సంఘటన చోటుచేసుకుంది. బుధవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పంచలింగాల గ్రామానికి చెందిన సోమవారపు శంకరయ్య (51) పని నిమిత్తం మంగళవారం ఉదయం పొలానికి వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి వెతికారు. అయిన జాడ దొరకలేదు. ఆయన ధరించిన దుస్తులు తప్ప శంకరయ్య మాత్రం కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల వెతికిన ఆచూకీ మాత్రం తెలియలేదు. కుటుంబ సభ్యులు మర్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శంకరయ్య ఆచూకీ తెలిస్తే 8897941882 నంబరుకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు..

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

### జోగిని అనురాధ, ప్రవీణ్ గౌడ్ లు బోనాలతో నృత్యాలు చేస్తు ఊరేగింపు



**శామీర్ పేట(జనం సాక్షి ) :** డోలు దరువు శివసత్తుల పూనకాలతో ఎంతో ఉత్సాహంగా శ్రీ రేణుక ఎల్లమ్మతల్లికి బోనాలను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి 7వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి భోనాలను చేశారు. గ్రామం నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి, మాతమ్మలకు రెండు బోనా లను గౌడ కులస్తులతో పాటు గ్రామంలోని భక్తులు బోనాలను తీసుక వెల్లి సమర్పించారు. జోగిని అనురాధ. ప్రవీణ్ గౌడ్ల లు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేస్తు ఊరేగింపు నిర్వహించారు. అమ్మ వారికి ఒడిబియ్యం పోసి మొక్కులను తీర్చు కున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## అతివేగంతో వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి

**రాజేంద్రనగర్, అక్టోబర్16(జనం సాక్షి) :** అతివేగంతో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. బుధవారం నార్సింగ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కార్వాన్ ప్రాంతానికి చెందిన మహేష్(39) అనే వ్యక్తి కారు డ్రైవర్గా వృత్తి నిర్వహిస్తున్నాడు. బుధవారము మధ్యాహ్నం మహేష్ అతని స్నేహితుడు నిఖిల్ (28)లు తమ పని ముగించుకుని జూపిటర్ స్కూటర్ నంబర్ టిఎస్13ఇఎక్స్2307 పై సన్సిటీ నుండి తిరిగి వస్తున్నారు. టిప్పు ఖాన్ బ్రిడ్జి వద్దకు రాగానే అతివేగంతో వచ్చిన గుర్తుతెలియని వాహనం వారి స్కూటర్ను ఢీకొట్టింది. దీంతో పిలియన్ రైడర్ మహేష్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్కూటర్ నడుపుతున్న నిఖిల్కు ముఖం, కాళ్లకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆలివ్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన గుర్తుతెలియని వాహనం అక్కడి నుంచి తప్పించుకుంది. ఈ మేరకు సీసీ పుటేజిల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు సంఘాల నాయకులు

- **ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో విధులు నిర్వహించాలి**
- **మండల విద్యాధికారి ఎన్.హరిలాల్**
- **యుటిఎఫ్ మండల అధ్యక్షులు గౌరారం**



**కొడంగల్, అక్టోబర్16(జనం సాక్షి):** కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఆవరణలో మండల విద్యాధికారి ఎన్.హరిలాల్ సమక్షంలో డియస్సీ 2024 ఉపాధ్యాయులు జాయినింగ్ రిపోర్టు అందజేశారు. ఎస్జీటీలు 17 , స్కూల్ అసిస్టెంట్లు 9 ఉపాధ్యాయులు ఉన్నారని తెలియజేశారు.వివిధ పాఠశాలలకు జైనింగ్ అనంతరం యుటిఎఫ్ మండల అధ్యక్షులు గౌరారం గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎన్నో పోరాటాల తర్వాతనే డియస్సీ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వేగంగా 10,000 మంది ఉపాధ్యాయుల నియామకాలను పూర్తి చేయటం అభినందనీయం. ఎన్నో అవాంతరాలను అధిగమించి ప్రక్రియ పూర్తి చేయించటానికి ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ సంపూర్ణంగా సహకరించింది. ఉపాధ్యాయ వృత్తిలోకి వస్తున్న మీరు అంకితభావంతో విధులు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని కల్పించి పాఠశాలలకు పునర్వైభవాన్ని తీసురావటానికి వారు సందర్భంగా తెలియజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు గౌరారం గోపాల్, అనిల్ కుమార్, బాకారం చంద్రశేఖర్, నరేందర్ గౌడ్ ,శశిధర్, ముదయపేట వెంకటేష్, శివ రాజ్ , ఎమ్మార్ సిబ్బంది ఖలీల్ గౌస్ ,మహిళా మణులు నూతన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రేళ్ళ గడ్డ తండాలో చిరుత సంచారం

అన్నారు. అలాగే ప్రజలు భయాందోళనలు చెందవలసిన అవసరం లేదని అధికారులు అన్ని చర్యలు తీసుకుంటారని అన్నారు గ్రామస్తులు మనోధైర్యాన్ని నింపడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు చిరుత దాడిలో చనిపోయిన ఎద్దుకు నష్టపరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలియ చేశారు

## వికారాబాద్ సిఐగా భీమ్ కుమార్, దారూర్ సిఐగా రఘు రాములు





**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 16 (జనం సాక్షి):** వికారాబాద్ పట్టణ సీఐగా భీమ్ కుమార్ పదవి బాధ్యతలు చేపట్టారు ధరూర్ సిఐగా పని చేసిన భీమ్ కుమార్ వికారాబాద్కు బదిలీ అయ్యారు అలాగే సిసిఎస్ లో పనిచేస్తున్న రఘురాములు ధరూర్ సీఐగా బదిలీ అయ్యారు ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు వికారాబాద్ జిల్లాలో కొందరు సిఐలు ఎస్సై లపై అవినీతి ఆరోపణలు రావడంతో ఐజిపి సత్యనారాయణ బదిలీ వేటు వేసిన విషయం పాఠకులకు విధితమే ఇప్పుడు వారి స్థానాల్లో కొత్త సీఐలు బాధ్యతలు చేపడుతున్నారు

## సద్భావన అవార్డు కార్యక్రమానికి రావలసిందిగా బండి రమేష్కు ఆహ్వానం



**కూకట్ పల్లి అక్టోబర్ 17(జనంసాక్షి):** ఈ నెల 19న జరగనున్న సద్భావన అవార్డు కార్యక్రమానికి రావాల్సిందిగా కాంగ్రెస్ నాయకుడు గోపిశెట్టి రాఘవేంద్ర బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ని బుధవారం కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి గీతారెడ్డికి సద్భావన అవార్డు బహుకరించనున్నారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అరుణ్, అయాజ్, అశోక్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి వినతి

### కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వినర్ బావోజు సిద్దేశ్వర్



**ఎల్ బి నగర్ అక్టోబర్ 16(జనం సాక్షి )** స్వర్ణ కారుల సమస్యలు పరిష్కారం చేయాలి అని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ బావోజు సిద్దేశ్వర్ వినతి పత్రం అందచేశారు. స్వర్ణ కారుల దీర్ఘ కాలికా సమస్య లు పరిష్కారం చేయాలి అని వారు కోరారు. ఆధునిక యెంత్రాలు శురిటీ లేకుండా బ్యాంకు రుణాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి అని వారు విజ్ఞప్తి చేశారు.వారి తో పాటు నాయకులు వింజమూరి రాఘవ చారీ మండల్లోజో బిష్మ చారీ. రత్న య చారీ. తదితరులు పాల్గొన్నారు.

## బాలనగర్ సీఐకి శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్



**కూకట్పల్లి అక్టోబర్ 17(జనంసాక్షి):** బాలానగర్ సిఐగా నూతనంగా నియమితులైన నరసింహ రాజుని బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ని బాలానగర్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ పుష్పగుచ్చం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, గోపిశెట్టి రాఘవేంద్ర, లక్ష్మయ్య, సతీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అజాచ్, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులతో సమావేశం




**కొడంగల్ ,అక్టోబర్16(జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్కుమార్ బుధవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.వారితో మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారులో తమవంతు భాగస్వామ్యం అవ్వాలని సూచించారు.ఇదివరకే ఓటరు జాబితా ప్రక్రియ దాదాపుగా పూర్తైందనీ, ఇంకా ఎవరైనా మార్పులు, చేర్పులు, తొలగింపులలో తప్పిపోయినట్లైతే, గ్రామాలలో బూత్ స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు.కార్యక్రమములో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణి



**శామీర్ పేట్ (జనంసాక్షి ):** శామీర్ పేట్ మండలం తుర్కపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు దసరా దీపావళి సందర్భంగా బీజేపీ నాయకులు భావనషి శ్రీనివాస్ చీరలు, బట్టలు పంపిణి చేశా రు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే గ్రామపంచాయతీ కార్మికులకు మనం ఎంత చేసిన తక్కువ అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు భవనషి శ్రీనివాస్, నిరుడి అశోక్, నర్సింగ్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మల్లయోధుల టోర్నమెంట్లో జాజాల తనిష్క్ యాదవ్ మొదటి స్థానం కైవసం

**రాజేంద్రనగర్, అక్టోబర్16(జనం సాక్షి) :**
68వ ఎంజిఎఫ్ హై స్కూల్. కళాశాల. గేమ్స్ అండర్ 19 తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. హైదరాబాద్ పురానా పూల్ వీరాభిమన్యు వ్యాయంశాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 32 జిల్లాల్లో శిక్షణ పొందినటువంటి మల్ల యోధులు. అండర్ 19 చదువుతున్నటువంటి విద్యార్థులకు .ఫ్రీ స్టైల్. విభాగాల లో రెస్లింగ్ మూడు రోజులపాటు టోర్నమెంట్ నిర్వహించ దంతో స్టేట్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్, 70 కిలోల విభాగంలో రాజేంద్రనగర్ శివరాంపల్లి నివాసి నారాయణ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న జాజాల తనిష్క్ యాదవ్ మొదటి స్థానంలో నిలిచారు.ఈ కార్యక్రమంలో కోచులు, ఎంఐఎం



ఎమ్మెల్యే ,కార్పొరేటర్. పార్లమెంట్ నిర్వాహకులు. పాల్గొన్నారు. జై భవాని వ్యాయాం శాల నిర్వాహకులు అర్జున్ యాదవ్, జైహింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయుత.



**పెద్దేముల్ అక్టోబర్ 16(జనంసాక్షి) :** నిరుపేద మృతురాలి కుటుంబానికి కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ నారాయన్ రెడ్డి ఆర్థిక చేయుతనందజేశారు. మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో నివాసముంటున్న చాకలి వెంకటమ్మ మృతి చెందారు. ఈ సందర్భంగా కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ నారాయన్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు మృతురాలికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు.కుటుంబ అనాధలుగా మారడంతో వెంకటమ్మ అత్త బీమమ్మ కు 5వేల రూపాయలు తన వంతు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైఫూస్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,టి అంజిలయ్య, శివ రెడ్డి, దాస్తప్ప,నర్సింలు ఉన్నారు.

## కాలనీవాసులతో కలసి డిప్యూటీ కమిషనర్ యాదయ్యని కలసిన కార్పొరేటర్ కళ్లెం

**ఎల్బీనగర్ అక్టోబర్ 16 (జనం సాక్షి) :**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శ్రీనివాస కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ యాదయ్య ని వారి కార్యాలయం లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస కాలనీలో మౌలిక వసతుల కొరత చాలా ఉందని, ముఖ్యంగా మంచి నీటీ పైప్ లైన్ సదుపాయంలేక, భూగర్భ డ్రైనేజ్ సమస్యతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని, సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలు పరిష్కారమాయే విధంగా చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమీషనర్ కి వారు విజ్ఞప్తి చైయడం జరిగింది..ఈ కార్యక్రమం లో శ్రీనివాస కాలనీ అధ్యక్షులు సుదర్శన్



రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు క్రిష్ణ ,శ్రీనివాస్ ,నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ ,బీజేపీ నాయకులు గంగాని శ్రీను పాల్గొన్నారు

## ఐఎస్ సదన్ సీఐగా నాగరాజు బాధ్యతల స్వీకరణ



**చంపాపేట్ (జనం సాక్షి):** ఐఎస్ సదన్ నూతన సీఐగా నియమితులైన జి. నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్ కు చెందిన ఆయన గతంలో ట్రాఫిక్ ప్రధాన కార్యాలయంలో పని చేశారు. అక్కడ నుంచి ఐ ఎస్ సదన్ పోలీస్ స్టేషన్ సీఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక ఎస్సైలు, ఎస్ఐ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**కొడంగల్ ,అక్టోబర్15(జనం సాక్షి):** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ పాఠశాలలో ఆఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి స్కూల్ ప్రిన్సిపాల్ డి.వి నరేష్ రాజు విద్యార్థులలో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన్ మాట్లు ఆడుతూ పేపర్బాయ్ నుంచి దేశానికి రాష్ట్రపతికి ఎదిగిన ఆయన జీవితం అందరికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నష నహి నౌక్రీ దేవ్

**యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి చరణ్ రెడ్డి**

ఎల్ బి నగర్ అక్టోబర్ 16(జనం సాక్షి ) నౌక్రీ దో, నషా నహీ' అనే నినాదం తో భారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో భారీ నిరసన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్నాడని చరణ్ రెడ్డి విమర్శలు చేశారు. డ్రగ్స్కు యువత బానిస అవుతున్నారు అని దాని నుంచి విముక్తి కావాలి అంటే ప్రధాని మోడీ ఉపాధి యువతాకు చూపించాలి అని వారు డిమాండ్ చేశారు.జాతీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నగర అభివృద్ధిపై పలు కీలక నిర్ణయాలు

**కార్పొరేటర్ సుజాత నాయక్..**



**ఎల్బీనగర్, అక్టోబర్ 16 (జనం సాక్షి) :**
హైదరాబాద్ నగర అభివృద్ధి పై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో నిర్వహించిన సమావేశానికి హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరు రెడ్డి హాజరుయ్యారు. సమావేశంలో హైదరాబాద్ నగర మేయర్ ,డిప్యూటీ మేయర్ వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొని నగర అభివృద్ధిపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సుజాత నాయక్ పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిపై పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమావేశాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు

## నరోత్తం రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి ప్రభుత్వ వీప్ పట్నం మహేందర్ రెడ్డి

**మోమిన్ పేట అక్టోబర్ 16 (జనం సాక్షి)**
మోమిన్ పేట మండలం చీమలదరి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరోత్తం రెడ్డి సోదరుని కుమారుడు సంతోష్ రెడ్డి ఇటీవల హఠాన్మరణానికి గురైన నేపథ్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబాన్ని నరోత్తం రెడ్డి నరోత్తం రెడ్డి సందర్శించి ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహేందర్ రెడ్డి. సంతోష్ రెడ్డి ఆత్మకు భగవంతుడు శాంతిని కలిగించాలని ఆకాంక్షించారు. సంతోష్ కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు నరోత్తం రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**చౌడపూర్ మండలం అక్టోబర్.16(జనం సాక్షి):** ఈరోజు వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ కు పుట్టినరోజు సందర్భంగా చౌడాపూర్ మండల బిఆర్ఎస్పార్టీ మండల నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తినేని సుధాకర్ రెడ్డి, ఉమ్మడి మండలలా మాజీ జడ్పీటీసీ కాట్రావత్, రాందాస్ నాయక్, మక్తవెంకటాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ తనయుడు చిలకల, శంకర్,మక్తవెంకటాపూర్ తండా మాజీ వార్డు సభ్యులు విస్లావత్ రమేష్ నాయక్, విస్లావత్ శ్రీను తదితరులు ఉన్నారు.

## పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్గౌడ్కి దసరా శుభాకాంక్షలు

**దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధంరాజ**

**కూకట్ పల్లి అక్టోబర్ 17(జనంసాక్షి):**
దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి కాలనీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు లు బుధవారం తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని ప్రత్యక్షంగా కలుసుకొని వారిని ఘనంగా దసరా పండుగ సందర్భంగా సత్కరించారు.



## మండల ప్రజలకు తప్పని కుక్కల బెడద... పట్టించుకోని అధికారులు

**మర్పల్లి అక్టోబర్ 16 (జనంసాక్షి)** మర్పల్లి మండల కేంద్రంతో పాటు, గ్రామాలలో వీధుల్లో ఎక్కడ చూసినా శునకాల దర్శనం ఇస్తున్నాయి. ఉదయం స్కూల్ కు వెళ్లాలంటే పిల్లలు కుక్కలను చూసి భయాందోళనకు గురవుతున్నారు. పిల్లలకు తోడుగా ఎవరైనా పెద్దవాళ్ళు ఉంటే కానీ వాళ్ళు బయటికి వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. కుక్కలు గుంపులు గుంపులుగా తిరగడం వలన చిన్నారులు భయాందోళనలతో అవి ఎక్కడ వెంబడిస్తాయని భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్త వేయడంతో అవి చెత్తను కదలిస్తూ గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. రాత్రి వేళలో వాహనాల వెంట పరిగెత్తడం తో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన యువకుడు ఈ కుక్కల బెడద నిర్మూలించాలని అధికారులకు దరఖాస్తు చేసిన ఎలాంటి ప్రయోజనం లేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు